# ములుగు జిల్లా డివైఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక



ములుగు, ఆగష్టు 6 (నేటినిజం ప్రతినిధి) మంగపేట మండల కేంద్రంలో డివైఎఫ్ఐ మండల కమిటీ సమావేశం శుక్రవారం రోజున నారా దిలీప్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డివైఎఫ్ఐ జిల్లా కమిటీ నాయకులు ః. సంజీవ హాజరై మాట్లాడుతూ నిరంతరం నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా భారత ప్రజాతంత్ర యువజన సమైక్య దశ దశల వారి పోరాటాలను నిర్వహిస్తుందని ఆయన తెలిపారు అనంతరం మంగపేట నూతన మండల కమిటీ ని ఎన్నుకోవడం జరిగిందని మండల అధ్యక్షులు గా వాల్లె పోగు వినోద్ కుమార్ మండల కార్యదర్శి గా నారా దిలీప్. ఉపాధ్యక్షులుగా కొంకటి వసంతరావు సాయి కుమార్ నర్ర సందీప్ కార్యదర్శులుగా షఫీ సాయి బోడ నవీన్ బాణాల నవీన్ మండల కమిటీ సభ్యులుగా ప్రవీణ్ వాల్లె పోగు సాయి .పురుషోత్తం.ప్రవీణ్. కాపుల శ్రీకాంత్ తదితరులు ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు

# చంద్రబాబుకు బొకే ఇచ్చేందుకు.. నిరాకరించిన ఎంపీ కేశినేని నాని



అమరావతి, ఆగష్టు 6: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. చంద్రబాబు ఢిల్లీ టూర్ లో ఆపార్టీ విజయవాడ ఎంపీ కేశినేని నాని అసహనం వ్యక్తం చేశారు. ఢిల్లీలో నిర్వహించనున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ జాతీయ కమిటీ సమావేశానికి టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఈ రోజు సాయంత్రం హాజరుకానున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఈరోజు ఉదయం ఢిల్లీకి చేరుకున్న ఆయనకు టీడీపీ ఎంపీలు స్వాగతం పలికారు. అయితే చంద్రబాబుకు బొకే ఇచ్చేందుకు ఎంపీ కేశినేని నాని నిరాకరించారు. చంద్రబాబుకు బొకే ఇవ్వాలని ఎంపీ గల్లా జయదేవ్ కోరగా దాన్ని నాని తిరస్కరించారు. కనీసం చంద్రబాబు దగ్గరకు వెళ్లేందుకు కూడా నాని ఇష్టపడలేదు. బహిరంగ నిరసన తెలిపేందుకే నాని ఎయిర్‌పోర్టుకు వెళ్లినట్టు తెలుస్తోంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవడంతో టీడీపీలో చర్చకు దారితీసింది. తాజాగా చంద్రబాబు.. నాని ఇంట్లో జరిగిన వివాహ వేడుకకు హాజరైన సమయంలో ఆయన హుషారుగానే కనిపించారు.

# రబీ, ఖరీఫ్ సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి పంపించేలా చర్యలు

**– రైస్‌మిల్లర్లతో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ రమేష్**



మెదక్, ఆగషు6: నేటినిజం ప్రతినిధి):మెదక్ జిల్లాలోని నర్సాపూర్ డివిజన్‌లో రబీ, ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ రైస్‌ను త్వరిగతతిన ఎఫ్‌సీఐకి పంపించేలా చర్యలు చేపట్టాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. శనివారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్?తో కలిసి నర్సాపూర్ డివిజన్‌లోని బాయిల్డ్, రా రైస్‌మిల్లర్లతో తన ఛాంబర్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... రబీలో 2020-2021, ఖరీఫ్‌లో 2021-2022కు సంబంధించి సీఎంఆర్ రైస్‌ను ఈనెల 31వ తేదీ వరకు ఆయా ఎఫ్?సీఐ గోదామ్‌లకు వెళ్ళేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్‌లో ఈనెలాఖరులోగా అన్ని రైసుమిల్లుల నుంచి బాయిల్డ్, రా రైస్‌ను ఎఫ్‌సీఐకి డెలివరీ అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో నర్సాపూర్ ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి, నర్సాపూర్ డివిజన్‌లోని రైస్‌మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెపిల్లలపై కుక్కల దాడి, 28 పిల్లలు మృతి.. శ్రీకాకుళం జిల్లాలో ఘటన

అమరావతి, ఆగష్టు 6: శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండల కేంద్రంలో దారుణం జరిగింది. కుక్కలు దాడిచేయడంతో 28 గొర్రె పిల్లలు శుక్రవారం రాత్రి చనిపోయాయి. గండమన అప్పయ్య కు చెందిన ఈ గొర్రెపిల్లలు చనిపోవడంతో సంరక్షకులు లబోదిబో మంటున్నారు. పెద్ద కొండ వద్ద ఉన్న గొర్రెలపాకలో పిల్లలను ఉంచి ఉదయం మిగతా వాటిని మేతకు తీసుకువెళ్లినట్టు కాపరులు తెలిపారు. కాగా, రాత్రి తిరిగి వచ్చేసరికి పిల్లలన్ని చనిపోయాయని అప్పన్న కన్నీరుమున్నీరుగా విలపించాడు. కుక్కలు దాడితో గొర్రె పిల్లలు చనిపోవడంతో తనకు దాదాపు 2లక్షలు వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు.

# దూరదర్శన్, ఆకాశవాణి లేకుండా భారత తత్వ వ్యాప్తి అసాధ్యం!



**-స్వరాజ్ సీరియల్ ఆవిష్కరణలో**
**-కేంద్రమంత్రి అమిత్ షా ప్రకటన..**
**-ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న**
**-మరో మంత్రి అనురాగ్ ఠాకూర్..**

న్యూఢిల్లీ ఆగష్టు 6: న్యూఢిల్లీలోని ఆకాశవాణి భవన్‌లో ఈ రోజు జరిగిన స్వరాజ్ అనే వినూత్నమైన సీరియల్‌ను కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రారంభించారు, భారత్ కే స్వతంత్ర సంగ్రామ్ కీ సమగ్ర గాథా అనే ధారావాహికను కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్, సమాచార, ప్రసారశాఖ కార్యదర్శి శ్రీ అపూర్వ చంద్ర, ప్రసార భారతి సి.ఇ.ఒ. మాయాంక్ అగర్వాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రసంగిస్తూ 550 మందికి పైగా స్వాతంత్ర్య స మర యోధుల సాహసోపేతమైన గాథల పునరుద్ధరణలో దూరదర్శన్, ఆకాశవాణి చేసిన కృషి ప్ర శంసనీయమని, గుర్తింపునకు నోచుకోని సమర యోధుల గురించి యవత అవగాహన కల్పించుకోవడానికి ఈ సీరియల్ కథనాలు దోహదపడ్డాయన్నారు.

సీరియల్ గురించి కేంద్రమంత్రి మాట్లాడుతూ స్వరాజ్య భావనలో ఇమిడి ఉన్న దార్శనికతను పునఃకల్పన చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, గతకాలంనుంచి ఈ వీరులపట్ల మనకున్న గౌరవానికి ఈ సీరియల్ ఒక నిదర్శనమని అన్నారు. ఈ సీరియల్ రూపకల్పనకోసం తీవ్రస్థాయిలో పరిశోధన జరిగిందని, ఇందుకోసం దేశంలోని అన్ని మూలలనుంచి సమాచారాన్ని, సంబంధిత పత్రాలను తెప్పించామని మంత్రి అన్నారు. మన స్వాతంత్ర్య సమరకాలానికి సంబంధించిన ఈ గాథలకు జీవాన్ని జోడించడానికి గట్టి కృషి చేసినట్టు చెప్పారు. కేంద్ర హోం, సహకారశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, స్వరాజ్ సీరియల్ రూపకల్పనలో ప్రభుత్వ ప్రసార వ్యవస్థలు పోషించిన పాత్రను గురించి ప్రస్తావించారు. సంగీత ప్రముఖులు పండిట్ జస్‌రాజ్, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్‌ల పేర్లను ఆయన గుర్తు చేసుకుంటూ, వారి విషయంలో ఆకాశవాణి చేసిన కృషిని అభినందించారు. "దూరదర్శన్, ఆకాశవాణి లేకుండా భారత తత్వాన్ని, భారతీయ భావనను వ్యాప్తి చేయడం ఎంతమాత్రం సాధ్యంకాదు." అని అమిత్ షా అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాల నిర్వహణలో దాగిన అంతరార్థాన్ని గురించి ఆయన ప్రస్తావించారు. ఇది కేవలం మన స్వాతంత్ర్య సమరంపై వేడుకలు చేసుకోవడం మాత్రమే కాదని, స్వాతంత్ర్య సముపార్జన తర్వాత గత 75 సంవత్సరాల్లో సాధించిన విజయాలను గుర్తు చేసుకోవడం, అలాగే గుర్తింపు పొందిన, గుర్తింపునకు నోచుకోని స్వరాజ్య వీరుల త్యాగాలను గురించి తెలుసుకోవడం ఈ కార్యక్రమాల లక్ష్యమని అన్నారు. భారతదేశపు ఉజ్వల భవిష్యత్తును గురించి కలలుగనేందుకు కూడా ఇదే తగిన తరుణమని, ఇక్కడనుంచి ప్రతిభాపాటవాల్లో భారతదేశం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించగలదని ఆయన అన్నారు.

స్వరాజ్ అనేది ఎంతో సంక్లిష్టమైన భావన అని, అది కేవలం స్వయంపాలనకే పరిమితం కాబోదని అమిత్ షా అన్నారు. మనకే సొంతమైన విభిన్న మార్గంలో దేశాన్ని పరిపాలించుకునే ప్రత్యేక ప్రక్రియ అని అన్నారు. మన సొంత భాషలు, సొంత సంస్కృతి కూడా ఇందులో అంతర్భాగాలేనని అన్నారు. స్వాతంత్ర్య శతాబ్ది సంవత్సరంలో మన భాషలను, విభిన్నమైన సంస్కృతులను పరిరక్షించుకుని, మన తదుపరి తరాలకు అందించాలని ఆయన సూచించారు.

సీరియల్ రూపకల్పనలో పనిచేసిన సిబ్బంది కృషిని ఆయన ప్రశంసించారు. విద్యనుంచి సంపద వరకు, సంస్కృతినుంచి ప్రభుత్వపాలనా ప్రక్రియ వరకూ అన్ని అంశాల్లోనూ వలసవాద దేశాలకంటే భారతదేశమే ముందువరుసలో ఉండేదని అమిత్ షా అన్నారు. అయితే, భారతదేశం గురించి తప్పుడు సమాచారాన్నే తయారు చేసి, తాము తక్కువవారమన్న న్యూనతా భావనను ప్రజల్లో సృష్టించారని ఆయన అన్నారు. దేశప్రజల మనసుల్లోనుంచి ఇలాంటి న్యూనతా భావనలన్నింటినీ స్వరాజ్ సీరియల్ నిర్మూలించగలదని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్లమెంటు సభ్యులు, మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, దూరదర్శన్, ఆకాశవాణి సంస్థల సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

ప్రసార భారతి ముఖ్య కార్యనిర్వహణాధికారి మాయాంక్ అగర్వాల్ మాట్లాడుతూ, దూరదర్శన్‌తో పాటుగా, ఆకాశవాణిలో కూడా ఈ సీరియల్ ప్రసారమవుతుందన్నారు. ఈ సీరియల్ రూపకల్పనలో వెనక ఉండి ప్రోత్సహించిన కన్సల్టేటివ్ కమిటీ సభ్యుల కృషిపట్ల మాయాంక్ అగర్వాల్ ధన్యవాదాలు తెలిపారు.

స్వరాజ్ స్వాతంత్ర్య సంగ్రామ్ కీ సమగ్ర గాథ గురించి..

స్వరాజ్ అనేది 75 భాగాలతో కూడిన ధారావాహిక (సీరియల్), 4ఐ/ ఊఆ నాణ్యతతో దీన్ని నిర్మించారు. 2022 ఆగస్టు 14నుంచి ప్రతి ఆదివారం ఇది ప్రసారమవుతుంది. ఆ రోజు రాత్రి 9నుంచి పది గంటలవరకూ ఈ సీరియల్‌ను దూరదర్శన్ నేషనల్ ఛానెల్ ప్రసారం చేస్తుంది. ఇంగ్లీషుతో సహా తొమ్మిది ప్రాంతీయ భాషల్లోకి ఈ సీరియల్‌ను అనువదిస్తున్నారు. తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, మరాఠీ, గుజరాతీ, ఒరియా, బెంగాలీ, అస్సామీ భాషల్లో దూరదర్శన్ ప్రాంతీయ టెలివిజన్ ఛానెళ్లలో ఇది ఆగస్టు 20వ తేదీనుంచి ప్రసారమవుతుంది. క్రీస్తుశకం 1498వ సంవత్సరంలో వాస్కొడ గామా భారతదేశం చేరుకున్నప్పటి కాలంతో ఈ సీరియల్ ప్రారంభమవుతుంది. గర్తింపునకు నోచుకోని భరత వీరుల సాహసోపేత గాథల గురించిన వర్ణనలతో ఈ సీరియల్ సాగుతుంది. తిరోథ్ సింగ్, సిద్ధూ ముర్ము, కాన్హూ ముర్ము, శివప్ప నాయక, కన్హోజీ ఆంగ్రే, రాణి గైదిన్ల్యూ, తిల్కా మాఝీ తదితరుల గాథలను ఈ సీరియల్ వివరిస్తుంది. సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధులైన రాణీ లక్ష్మీబాయి, శివాజీ మహారాజ్, తాత్యా తోపే, మేడం భికాజీ కామా తదితరులను గురించి కూడా ఈ సీరియల్ వివరిస్తుంది.

# ఫార్మకోపియా కమిషన్ ఫర్ ఇండియన్ మెడిసిన్

న్యూఢిల్లీ, ఆగష్టు 6:ఫార్మా కోపియా కమిషన్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (పిసిఐఎం అండ్ హెచ్) , రెండు కేంద్ర ప్రయోగశాలలైన ఘజియాబాద్ ఫార్మకోపియా లేబొరేటరీ ఫర్ ఇండియన్ మెడిసిన్ (పిఎల్ఐఎం), హోమియోపతిక్ ఫార్మకోపియా లేబొరేటరీ (హెచ్ పీ ఎల్) లను విలీనం చేయడం ద్వారా ఆయుష్ మంత్రిత్వ శాఖ కింద ఒక సబార్డినేట్ కార్యాలయంగా ఫార్మకోపియా కమిషన్ ఫర్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (పిసిఐఎం అండ్ హెచ్) ను భారత ప్రభుత్వం (గెజిట్ ప్రకటన 6, జూలై, 2020).ఏర్పాటు చేసింది.

ఆయుర్వేద, యునాని, సిద్ధ , హోమియోపతి ఔషధాలకు ఫార్మకోపోయల్ ప్రమాణాల అభివృద్ధిలో కమిషన్ నిమగ్నమైంది. ఇంకా, పిసిఐఎం అండ్ హెచ్ భారతీయ వైద్య, హోమియోపతి వ్యవస్థల కోసం సెంట్రల్ డ్రగ్ టెస్టింగ్ కమ్ అప్పిలేట్ లేబొరేటరీగా కూడా పనిచేస్తోంది.

ండ్ హెచ్ ఔషధాల నమూనాలను పరీక్షించారు. ఆయుష్ క్వాత్ సంబంధిత ఫార్ములేషన్ కోసం వాటి ఫార్ములరీ స్పెసిఫికేషన్లతో పాటు 03 ఫార్మకోపోయల్ మోనోగ్రాఫ్ లు ప్రచురించబడ్డాయి. ఫార్మాకోపోయల్ మోనోగ్రాఫ్ లతో పాటు నేషనల్ ఫార్ములరీ ఫర్ యునానీ మెడిసిన్స్, 166 ఫార్ములేషన్ ల ఫార్ములారీ స్పెసిఫికేషన్లతో కూడిన పార్ట్-4 (2వ ఎడిషన్) కూడా ప్రచురిత మయింది.

ఆయుర్వేద సింగిల్ ఔషధాల 50 మోనోగ్రాఫ్ లతో పాటు ఆయుర్వేద ఔషధాల ఫార్ములేషన్ 51 మోనోగ్రాఫ్ లు, ఒక సిద్ధ ఔషధం ఫార్ములేషన్ మోనోగ్రాఫ్ , 101 యునాని ఔషధాల ఫార్ములేషన్ మోనోగ్రాఫ్ లు గత ఐదు సంవత్సరాల్లో ప్రచురితం అయ్యాయి.

కాగా, పిఎల్ ఐఎమ్ అండ్ హెచ్ పిఎల్ (ఇప్పుడు పిసిఐఎం అండ్ హెచ్ 6, జూలై 2020) ప్రారంభమైనప్పటి నుంచి, ఎఎస్ యు అండ్ హెచ్ ఔషధాల వ్యవస్థలలో ఉపయోగించే ముడి పదార్థాలపై (మొక్క/జంతువు/మినరల్/మెటల్/ రసాయన మూలం యొక్క ఒకే మందులు) మొత్తం 2199 నాణ్యతా ప్రమాణాలను వివిధ షా ర్మా కో పో ం యా న్ లో ప్రచురించారు. ఏ ఎస్ యు సూత్రీకరణల 405 నాణ్యతా ప్రమాణాలు కూడా సంబంధిత ఎ ా ర్మా కో వి యా న్ లో ప్రచురించబడ్డాయి.

డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ 1940 , వాటి రూల్స్ 1945లో నిర్దేశించిన ప్రకారం, నాణ్యత నియంత్రణకు సంబంధించిన చట్టపరమైన నిబంధనల అమలు , ఆయుర్వేద, సిద్ధ, యునాని డ్రగ్ లైసెన్స్ జారీ అధికారం సంబంధిత రాష్ట్ర , కేంద్రపాలిత ప్రాంతం డ్రగ్ కంట్రోలర్‌లు/స్టేట్ లైసెన్సింగ్ అథారిటీలకు అప్పగించబడింది. డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ రూల్స్, 1945లోని రూల్ 158-బి ఆయుర్వేద, సిద్ధ, యునానీ ఔషధాల తయారీకి లైసెన్స్ జారీ చేయడానికి రెగ్యులేటరీ మార్గదర్శకాలను అందిస్తుంది. ఔషధాలు ,కాస్మోటిక్స్ రూల్స్, 1945 షెడ్యూల్ టి ప్రకారం భద్రత ,సమర్థత రుజువు, మంచి తయారీ విధానాలు (జి ఎం పి)కు కట్టుబడి ఉండటం ఇంకా సంబంధిత ఫార్మకోపియాలో ఇవ్వబడ్డ ఔషధాల నాణ్యతా ప్రమాణాలతో సహా తయారీ యూనిట్ లు ఔషధాల లైసెన్సింగ్ కోసం సిఫారసు చేయబడ్డ ఆవశ్యకతలకు తయారీదారులు కట్టుబడి ఉండటం తప్పనిసరి.

ఔషధాలు మరియు కాస్మోటిక్స్ రూల్స్, 1945 యొక్క షెడ్యూల్ టి ప్రకారంగా భద్రత మరియు సమర్థత రుజువు, మంచి తయారీ విధానాలు (ఉఓఖ)కు కట్టుబడి ఉండటం మరియు సంబంధిత ఫార్మకోపియాలో ఇవ్వబడ్డ ఔషధాల యొక్క నాణ్యతా ప్రమాణాలతో సహా తయారీ యూనిట్ లు మరియు ఔషధాల యొక్క లైసెన్సింగ్ కొరకు సిఫారసు చేయబడ్డ ఆవశ్యకతలకు తయారీదారులు కట్టుబడి ఉండటం తప్పనిసరి.

# పాలనను సాంకేతికతతో నడిపించడంతో పాటు, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలనా సంస్కరణలలో ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టారని స్పష్టం చేసిన కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్



న్యూఢిల్లీ, ఆగష్టు 6:సంస్కరణల్లో నిరంతర ఆవిష్కరణలను తెలియజేస్తూ సెంట్రల్ సెక్రటేరియట్ మాన్యువల్ ఆఫ్ ఆఫీస్ ప్రొసీజర్ (సిఎస్ఎంఓపి) 2022, 16వ ఎడిషన్‌ను మంత్రి ప్రారంభించారు.

2014 నుండి, కొత్త పని సంస్కృతిలో, అన్ని మంత్రిత్వ శాఖలు ప్రాజెక్ట్‌ల అమలులో సమయపాలనలను ఖచ్చితంగా పాటిస్తున్నాయి: డాక్టర్ జితేంద్ర సింగ్‌నిర్ణయాధికారంలో సామర్థ్యాన్ని పెంపొందించడానికి చేపట్టిన చర్యల ప్రభావంపై మూల్యాంకన నివేదిక సెంట్రల్ సెక్రటేరియట్ 2022, స్వచ్ఛత అసెస్‌మెంట్ రిపోర్ట్ 2022, సీపీగ్రామ్స్ నెల నివేదిక -జూలై 2022లో ను కూడా ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

నాడు పోస్టు చేయడమైనది: 05 ంజఉ 2022 5:09ఖఓ ఎఎ ఖఎః ఊఎటవతీజీఎజీట

కేంద్ర సైన్స్ ఒ టెక్నాలజీ ; ఎర్త్ సైన్సెస్; పీఎంవో, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్లు, అణుశక్తి, అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు మాట్లాడుతూ పాలనా సాంకేతికతను నడిపించడంతో పాటు, పాలనా సంస్కరణల్లో కూడా ప్రధాని నరేంద్ర మోదీ కొత్త ఆవిష్కరణలను ప్రవేశపెట్టారని అన్నారు. సంస్కరణలు, పనితీరు, పరివర్తన అనే మోదీ మంత్రం విజయగాథ సారాంశం ఇదేనని ఆయన అన్నారు.

సెంట్రల్ సెక్రటేరియట్ మాన్యువల్ ఆఫ్ ఆఫీస్ ప్రొసీజర్ (సిఎస్ఎంఓపి) 2022కి సంబంధించిన 16వ ఎడిషన్‌ను ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, పాలనా సంబంధిత అంశాలన్నింటిపై వ్యక్తిగత ఆసక్తిని కనబరుస్తున్న మోడీ హయాంలో సంస్కరణల్లో నిరంతర ఆవిష్కరణలు జరుగుతున్నాయని అన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా మోడీ అమలు చేసిన పాలనా సంస్కరణల్లో కొన్ని విజయగాథలు, ఇంటర్వ్యూల రద్దు, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించడం, కాలం చెల్లిన చట్టాలను తొలగించడం వంటి కొన్ని విజయగాథలు కేంద్రంలో పునరావృతమవుతున్నాయని ఆయన తెలియజేశారు. 2014 మోడీ కేంద్రంలో బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి, పని సంస్కృతిలో స్పష్టమైన మార్పు కనిపించిందని, అన్ని మంత్రిత్వ శాఖలు ప్రాజెక్టుల అమలులో సమయపాలనను ఖచ్చితంగా పాటిస్తున్నాయని అన్నారు. సిఎస్ఎంఓపి 2022 గురించి మంత్రి ప్రస్తావిస్తూ, 2019 తర్వాత, మోదీ ప్రభుత్వ హయాంలో ఇంత తక్కువ సమయంలో డిఏఆర్పిజి తయారు చేసిన 2వ మాన్యువల్ అని, ఇది సంస్కరణల్లో కొనసాగింపు, స్థిరత్వం, ఆవిష్కరణలకు స్పష్టమైన ప్రతిబింబమని మంత్రి అన్నారు.

ఫిర్యాదుల పరిష్కారంలో ఉత్పాదక, ఫలితాల ఆధారిత సంస్కరణలను ప్రస్తావిస్తూ, కేంద్ర సిబ్బంది మంత్రిత్వ శాఖలోని పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం (డిఏఆర్పిజి) ఒక రోల్ మోడల్‌గా ఉద్భవించిందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. అనేక రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కూడా ఆ దిశ గా ప్రయత్నిస్తున్నాయని అన్నారు. అనేక రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి తమ ఫిర్యాదుల పోర్టల్‌ను సెంట్రల్ సీపీగ్రామ్స్ తో అనుసంధానించడం కోసం అభ్యర్థనలు వెల్లువెత్తుతున్నాయని కూడా ఆయన సూచించారు. జమ్మూ కాశ్మీర్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ తదితర ఇలాంటి అనేక అభ్యర్థనలు అందుతున్నాయని ఆయన అన్నారు. డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, సెంట్రల్ సెక్రటేరియట్ మాన్యువల్ ఆఫ్ ఆఫీస్ ప్రొసీజర్ 2022 అనేది సిఎస్ఎంఓపి 16వ ఎడిషన్. డిజిటల్ సెంట్రల్ సెక్రటేరియట్ దిశగా అడుగులు వేసేందుకు 1955లో మొదటిసారిగాప్రచురించారు.

# ప్రతి నిత్యం వ్యాయామం తప్పనిసరి.. ఎమ్మెల్యే దాసరి



కరీంనగర్ , ఆగష్టు 6: ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి నిత్యం తప్పనిసరిగా వ్యాయామం చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వి?నీ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ? ప్రతిరోజు వ్యాయామం చేయడం వల్ల శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వాకింగ్ అలవాటు చేసుకోవాలని, అందరికి అందుబాటులో ఉండేందుకు పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్‌తోపాటు పలు ప్రాంతాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత ప్రశాంత్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తిరుపతితోపాటు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 8 కనెక్టింగ్ విమానాలను ప్రారంభించిన పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా

న్యూఢిల్లీ, ఆగష్టు 6:లక్నో మరియు ఢిల్లీ, బెంగళూరు, ముంబై, కోల్‌కతా మరియు గోవాల మధ్య ఎయిర్ ఆసియా నిర్వహించనున్న 8 కనెక్టింగ్ విమానాలను పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా, పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి జనరల్ (రిటైర్డ్) వీకే సింగ్ ఈ రోజు ప్రారంభించారు.

లక్నో విమానాశ్రయంలో జరిగిన కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ప్రారంభోత్సవంలో పౌర విమానయాన శాఖ కార్యదర్శి శ్రీ రాజీవ్ బన్సాల్, సంయుక్త కార్యదర్శి శ్రీమతి ఉషా పాధీ ,ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ దుర్గా శంకర్ మిశ్రా, సీఎం అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్పీ గోయల్, ఎయిర్ ఆసియా సీఈవో, ఎండీ శ్రీ సునీల్ భాస్కరన్, పౌర విమానయాన శాఖ .ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మరియు ఎయిర్ ఆసియా ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన విమాన సర్వీసులను ప్రారంభించిన అనంతరం మాట్లాడిన శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా "ఒక విమానయాన సంస్థ భారతదేశంలో 5 నగరాలకు 8 కనెక్టింగ్ విమానాలతో ఒక నగరానికి విమాన సర్వీసులను ప్రారంభించడం ఒక చారిత్రాత్మక సంఘటన. ఈ విజయానికి కారణమైన ఎయిర్ ఏషియా మరియు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలకు అభినందనలు మరియు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. లక్నో ఇప్పుడు ఢిల్లీకి 3 విమానాలతో, బెంగళూరుకు 2 విమానాలతో, ముంబైకి 1 ఫ్లైట్‌తో, కోల్‌కతాకు 1 ఫ్లైట్‌తో మరియు గోవాకు ఒక రోజులో 1 ఫ్లైట్‌తో అనుసంధానించబడి ఉంది" అని అన్నారు.

లక్నో మరియు ఢిల్లీ, బెంగళూరు, గోవా మధ్య సర్వీసులు ఈ రోజు ప్రారంభమయ్యాయి. లక్నో మరియు ముంబై , కోల్‌కతా మధ్య 01 సెప్టెంబర్ 2022 నుంచి విమాన సర్వీసులు ప్రారంభమవుతాయి.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో పౌర విమానయానాన్ని ప్రోత్సహించడానికి మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలను శ్రీ సింధియా వివరించారు. ఉడాన్ పథకం కింద ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి 63 కొత్త మార్గాలను కేటాయించామని అన్నారు. . భవిష్యత్తులో ఈ సంఖ్యని 108కి పెంచుతామని మంత్రి ప్రకటించారు. దీనివల్ల ఉత్తరప్రదేశ్‌లో ప్రతి ప్రాంతానికి విమాన సేవలు అందుతాయని శ్రీ శ్రీ సింధియా తెలిపారు. .ఉడాన్ పథకం కింద ఉత్తర ప్రదేశ్‌లోని 18 విమానాశ్రయాలనుగుర్తించామని తెలిపిన శ్రీ సింధియా వీటిలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు 1,121 కోట్ల రూపాయల పెట్టుబడి అవసరం ఉంటుందని అన్నారు. దేశంలోనే మైలురాయిగా నిలిచే విధంగా ఉత్తరప్రదేశ్‌లో 5 అంతర్జాతీయ విమానాశ్రయాలు కలిగి ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. . ఉత్తరప్రదేశ్‌ను ఆత్మనిర్భర్ భారత్‌కు ఉజ్వలమైన ఉదాహరణగామార్చాలన్న పట్టుదలతో ప్రధానమంత్రి ఉన్నారని శ్రీ సింధియా తెలిపారు. ప్రధానమంత్రి కలను సాకారం చేసేందుకు జెవార్ మరియు అయోధ్యతో పాటు చిత్రకూట్, మురాదాబాద్, అలీఘర్, అజంగఢ్ మరియు శ్రావస్తిలో విమానాశ్రయాలను నిర్మిస్తామని శ్రీ సింధియా ప్రకటించారు.

లక్నోకు నూతన విమాన సర్వీసులు ప్రారంభించిన ఎయిర్ ఆసియా సంస్థను పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి జనరల్ (రిటైర్డ్) వీకే సింగ్ అభినందించారు ఏటీఎఫ్ పాల వాట్ తగ్గించిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్ ను అభినందించిన మంత్రి ఈ చర్య వల్ల రాష్ట్రంలో విమాన సర్వీసులు పెరుగుతాయని అన్నారు.

టాటా సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనుబంధ సంస్థగా పనిచేస్తున్న ఎయిర్ ఏషియా (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ 12 జూన్ 2014న భారతదేశంలో తన కార్యకలాపాలను ప్రారంభించింది. భారతదేశం అంతటా 18 గమ్యస్థానాలకు 50 ప్రత్యక్ష మరియు 100 కనెక్టింగ్ మార్గాలలో సంస్థ విమాన సర్వీసులు నిర్వహిస్తోంది.

ఈ కొత్త కనెక్షన్లు లక్నో మరియు దేశంలోని ముఖ్య నగరాల మధ్య కనెక్టివిటీని మరింత ఎక్కువ చేస్తాయి. ఈ ప్రాంతంలో టూరిజం, వాణిజ్యం మరియు వాణిజ్యాన్ని పెంపొందించడం తో పాటు మెరుగైన అనుసంధానం అందిస్తుంది. లక్నోలో నివసించే ప్రజలకు సరసమైన, సమయానికి, సురక్షితమైన మరియు అవాంతరాలు లేని ప్రయాణ అనుభవాన్ని కూడా అందిస్తుంది.



## స్వరాష్ట్ర సాధన కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహనీయుడు జయశంకర్ సార్-ఈదురు ఐలయ్య తెరాస మండల పార్టీ అధ్యక్షులు



మహబూబాబాద్, ఆగష్టు 6: (నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా తెరాస మండల పార్టీ కార్యాలయంలో పెద్దవంగర తెరాస మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించడం జరిగిందని తెలిపారు.

తరువాత వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ఉద్యమ జ్యోతి, మలిదశ ఉద్యమనికి మార్గదర్శిగా మారి స్వరాష్ట్ర సాధన కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అని వారి సేవలను కొనియాడారు. వారి ఆశయాలకు అనుగుణంగా ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, పెద్దవంగర మండలంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకి అందే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్ఎసిఎస్ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షులు బంధు వెంకన్న,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న, పెద్దవంగర గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి,రైతు కోఆర్డినేటర్లు తంగెళ్లపల్లి మల్లికార్జున చారి, ఈరెంటి శ్రీనివాస్,నాయకులు జలగం శేఖర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుక బిక్షపతి,మండల పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గద్దల వెంకన్న,పెద్దవంగర జెడ్పిఎస్ఎస్ విద్య కమిటీ చైర్మన్ సుంకరి అంజయ్య, మాజీ ఎంపిటిసి దంతలపెల్లి రవి, ప్రధాన కార్యదర్శి దంతలపెల్లి ఉపేందర్,జాటోత్ హేమని,వార్డు సభ్యులు చెరుకు యాకయ్య,దళిత నాయకులు చిలుక సంజీవ,ఈదురు వెంకన్న, ఈదురు లంబాడి వెంకన్న, ఎదునూరి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటేసిన వద్దిరాజు




ఖమ్మం, ఆగష్టు 6 (నేటినిజం ప్రతినిధి): భారత ఉప రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా పార్లమెంట్లో టీఆర్ఎస్ ఎంపీలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సైతం తన ఓటు వేసారు. రాజ్యసభకు ఎన్నికైన తర్వాత మొదటి సమావేశంలోనే తనకు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని రవిచంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రో॥ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు.

సంగారెడ్డి ఆగష్టు 6 (నేటి నిజం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రో. ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను శనివారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయములో ఘనంగా నిర్వహించడం జరిగింది. సంగారెడ్డి జిల్లా ఎస్పీ యం. రమణ కుమార్ ప్రో. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారు ఆగష్టు 6, 1934 రోజు వరంగల్ జిల్లా, ఆత్మకూరు మండలం అక్కంపేటలో మహాలక్ష్మి, లక్ష్మీకాంతారావ్ దంపతులకు జన్మించారన్నారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ గారు తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్డి పట్టా పొందిన జయ శంకర్ గారు, ప్రిన్సిపాల్ గా, రిజిస్ట్రార్ గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారని తెలిపారు.

జయశంకర్ గారు ప్రొఫెసర్ కాకమునుపే 1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని చేశారు. మలిదశ ఉద్యమంలోను ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్య పాత్ర పోషించారు, విధ్యావ్యవస్తలో వారికున్న పరిచయాల ద్వారా తెలంగాణ వాదాన్ని చాలా తొందరగా విద్యార్థులలోకి, ప్రజలలోకి తీసుకొనిపోవడం జరిగిందని అన్నారు. అంతే కాకుండా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను దేశ వ్యాప్తంగా వివిధ వేదికలలో తన ప్రసంగాల ద్వారా ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి ప్రో. జయ శంకర్ గారని గుర్తు చేసారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన అహర్నిశలు కృషి చేసారని తెలిపారు. ఆయన భౌతికంగా మనతో లేకపోయినప్పటికీ, మన హృదయాలలో చిరస్మరణీయంగా ఉంటాడన్నారు. అలాంటి గొప్ప వ్యక్తిని మనందరం అనుక్షణం స్మరించుకుంటూ మన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పునరంకితం కావాలి, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుండాలన్న ఆయన కోరికను సాకారం చేయడానికి మనవంతు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమానికి యస్.బి. సి.ఐ. మహేష్ గౌడ్, ఆర్.ఐ లు హరిలాల్, డానియల్, డిపిఓ సూపరింటెండెంట్ లు వెంకటేశం, అశోక్, యస్.బి. ఎస్సై యాదవరెడ్డి, డి.సి.ఆర్.బి. ఎస్సై బాలస్వామి, బక్కన్న మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జయశంకర్ సార్ చిరస్మరణీయుడు : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి




ఆదిలాబాద్, ఆగష్టు 6:తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలో జయశంకర్ విగ్రహానికి దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించు కుంటూ, తెలంగాణ భావజాల వ్యాప్తికి జయశంకర్ తన జీవితాన్ని ధారపోశారని కొనియాడారు.

జయశంకర్ సార్ తెలంగాణ సమాజానికి ఎన్నటికీ స్ఫూర్తి ప్రదాతగానే నిలుస్తారన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, వ్యవయసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ఆయన విగ్రహాలను ఏర్పాటు చేసుకొని ప్రతీ ఏటా ఆయన జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. స్వరాష్ట్రంలో నీళ్లు.. నిధులు.. నియామకాలు అనే తెలంగాణ ఆకాంక్షలు నెరవేరాయన్నారు.

## జయశంకర్‌కి నివాళులు అర్పించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం, ఆగష్టు 6 (నేటినిజం ప్రతినిధి): ఆదర్శవంతమైన సమాజం కోసం తన జీవితాన్ని వెచ్చించి తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లి స్వరాష్ట్రం సాధించేలా కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ ..జన హృదయాల్లో సదా నిలిచివుంటారని పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ అన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆయన తెలంగాణ రాష్ట్ర సాధనకోసం చేసిన త్యాగపూరిత సేవలను స్మరించుకుంటూ.. ఖమ్మం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...తెలంగాణ స్వరాష్ట్ర స్వాప్నికుడుగా, ఉద్యమ భావజాలవ్యాప్తి ప్రజల్లోకి తీసుకెళ్లి ...సామాన్య ప్రజలకు కూడా అర్థమయ్యేలా చేసి వారిలో రాజకీయ చైతన్యాన్ని నింపి స్వరాష్ట్రం సాధించేలా కృషి చేశారని కొనియాడారు.

స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలి

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజల హృదయాలలో దేశభక్తి భావనను ప్రేరేపించడం, జాతీయ జెండా గురించి అందరిలో అవగాహనను ప్రోత్సహించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'స్వాతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం' కార్యక్రమాలలో అందరూ భాగస్వామ్యం కావలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పిలుపునిచ్చారు. పోలీస్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో పదిహేను రోజుల పాటు విద్యుత్ దీపాలు, ప్రత్యేకాలంకరణలను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శబరిష్, ఏవో అక్తరూనీసాబేగం, ఆర్ ఐ సాంబశివరావు, శ్రీశైలం, సిఐలు సాంబరాజు, తుమ్మ గోపి, పాల్గొన్నారు.

## వైభవంగా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు

హైదరాబాద్, ఆగష్టు 6: స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను వైభవంగా జరుపుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ వి.మమత అన్నారు. వజ్రోత్సవాల ఏర్పాట్లపై జడ్సీ మమత ఐదు సర్కిళ్ల ఉప కమిషనర్లు, అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈనెల 8 నుంచి 22 వరకు మువ్వన్నెల జెండా మురిసేలా, స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని ప్రజలందరిలో మేల్కొలిపేలా వజ్రోత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకోవాలన్నారు. ఈనెల 8న వజ్రోత్సవాలు ప్రారంభమవుతాయని.. ఆగస్టు 9న ఇంటింటికి జెండాల పంపిణీ, ఆగస్టు 10న మొక్కలు నాటడం, ఆగస్టు 11న ఫ్రీడమ్ రన్, ఆగస్టు 12న టీవీ ఛానళ్లలో ప్రత్యేక కార్యక్రమాలు, ఆగస్టు 13న విద్యార్థులు, యువకులు, మహిళలు వివిధ విభాగాలతో ర్యాలీలు, ఆగస్టు 14న నియోజకవర్గ కేంద్రాలలో సాంస్కృతిక, జానపద కార్యక్రమాలు, బాణాసంచా పేలుళ్లు, ఆగస్టు 15న స్వాతంత్ర వేడుకలు, ఆగస్టు 16న తెలంగాణ వ్యాప్తంగా ఏకకాలంలో జాతీయ గీతం ఆలాపన, కవి సమ్మేళనాలు, ఆగస్టు 17న రక్తదాన శిబిరాలు, ఆగస్టు 18న ఫ్రీడమ్ కప్ స్పోర్ట్స్ టోర్నమెంట్స్, ఆగస్టు 19న వైద్యశాలల్లో వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలలో పండ్లు, మిఠాయిల పంపిణీ, ఆగస్టు 20న దేశభక్తి, జాతీయ స్ఫూర్తిపై రంగోళి పోటీలు, ఆగస్టు 21న అసెంబ్లీ, స్థానిక సంస్థల ప్రత్యేక సమావేశం, ఆగస్టు 22న ఎల్‌బీ స్టేడియంలో ముగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

ఈ వేడుకలను విజయవంతం చేసే దిశగా సర్కిళ్ల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, జాతీయ జెండాలను ఇంటింటికి పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రతిష్టాత్మక భవనాలను విద్యుత్ దీపాలతో 15 రోజులపాటు అలంకరించి జాతీయ జెండాలను ఎగురవేయాలని సూచించారు. ప్రజలందరిలోనూ స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపేలా ఏర్పాట్లు ఉండాలని.. వజ్రోత్సవాల్లో ప్రజలందరినీ భాగస్తులను చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీలు రవికుమార్, రవీందర్‌కుమార్, మంగతాయారు, నాగమణి, ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈలు, ఏఎంసీలు, ఏఎంహెచ్‌వోలు, ప్రాజెక్టు ఆఫీసర్లు, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు ఆపన్నహస్తంగా సీఎం రిలీఫ్ ఫండ్

హైదరాబాద్, ఆగష్టు 6:తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎం రిలీఫ్‌ఫండ్ పథకం పేదలకు ఆపన్నహస్తంలా మారిందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అంబర్‌పేట ఆకాశ్‌నగర్‌కు చెంది న నిఖత్ ఫాతిమాకు రూ. 60వేలు, అంబర్‌పేట శంకర్‌నగర్‌కు చెందిన టి. రమేశ్‌కు రూ.60వేలు, జైస్వాల్‌గార్డెన్‌కు చెందిన పద్మకు రూ.17,500, కాచిగూడ నెహ్రూనగర్‌కు చెందిన ఎన్. రవికి రూ.60వేలు, కాచిగూడ నింబోలిఅడ్డకు చెందిన భరత్‌కు రూ.37,500, అదే ప్రాంతానికి చెందిన హర్షద్‌పాషాకు రూ.26వేలు, అంబర్‌పేట బాపునగర్‌కు చెందిన రాజేశ్‌కు రూ.32వేలు, గోల్నాక తులసీరాంనగర్‌కు చెందిన సతీశ్‌కుమార్‌కు రూ.14వేలు, చప్పల్‌బజార్‌కు చెందిన సుగుణకు రూ. 18వేలు, తిరుమలనగర్‌కు చెందిన ప్రసాద్‌కు రూ.7వే లు, ఖాద్రీబాగ్‌కు చెందిన బిస్మిల్లాబేగంకు రూ.10,500, రామచంద్రాపురంకు చెందిన మోక్షకు రూ.లక్ష, గోల్నాకకు చెందిన ఫరీదాకు రూ.40వేలు విలువగల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురై దవాఖానల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి గోల్నాక తులసీనగర్ కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఆపత్కాలంలో బాధితులు వారి కుటుంబ సభ్యులు ఎవరైనా క్యాంపు కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరా రు. కార్యాలయం అధికారులు దగ్గరుండి అన్ని వివరాలు తీసుకొని సులువుగా నమోదు ప్రక్రియ పూర్తి చేస్తారన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కోరారు. టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా ఫ్రెండ్ షిప్ డే

ఖమ్మం, ఆగష్టు 6 (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు స్వీట్లు తినిపించి "ఫ్రెండ్ షిప్ బ్యాండ్" లను కట్టారు. ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్నేహితుల దినోత్సవం యొక్క విలువను స్నేహం యొక్క విలువను చిరుప్రాయం నుండే విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని, మంచి స్నేహం మంచి స్నేహితులతో కలిసిమెలిసి ఉండాలని, విద్యార్థులకు తెలియపరిచారు. విద్యార్థులు ఒక్కరికి ఒకరు ఆత్మీయ లింగం చేసుకుంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ కులం మతం ప్రాంతం అనే విభేదాలు లేకుండా స్నేహ బంధాలు కొనసాగాలని, స్నేహబంధం అనేది పరస్పర సహాయ సహకారాలు




అందించుకునే విధంగా ఒకరి కష్టాలు ఒకరు పంచుకునే విధంగా ఆప్యాయత అనురాగాలతో ముందుకు సాగాలని, స్నేహం అన్నిటికన్నా గొప్పదైనదని, చిరకాలం వరకు కేవలం మంచి మిత్రులు మిగులుతారని అందుకే స్నేహానికి అంత గౌరవం ఉందని, స్నేహం యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ, పాఠశాలలో ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. విద్యార్థులు మంచి స్నేహబంధాలతో చక్కని వాతావరణంలో తమ చదువులను కొనసాగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జయశంకర్‌కు ఘన నివాళులు అర్పించిన మంత్రి పువ్వాడ



ఖమ్మం, ఆగష్టు 6 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరుబాట చూపిన సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఖమ్మం నగరం దంసలాపురం సర్కిల్ నందు జయశంకర్ సార్ విగ్రహానికి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

వారు చూపిన మార్గం, ఉద్యమ పాఠాలు, చైతన్యం.. యావత్తు తెలంగాణ సమాజం గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని అన్నారు.

సార్.. ఆశించినట్లుగా స్వయం పాలన సాకరమై, సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.

మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, కార్పొరేటర్లు, నాయకులు ఉన్నారు.

## కలెక్టర్‌కి వివాహ శుభలేఖలు అందజేసిన మంత్రి పువ్వాడ



ఖమ్మం, ఆగష్టు 6 (నేటినిజం ప్రతినిధి): ఈ నెల 20న జరగనున్న రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తనయుడు డా.పువ్వాడ నయన్ రాజ్ వివాహ వేడుక సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ దంపతులకు వివాహ వేడుక ఆహ్వాన పత్రికను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అందజేసి సాదరంగా ఆహ్వానించారు.

## యెల్ల పోశెట్టి జన్మదిన వేడుకలు



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 6: (నేటినిజం ప్రతినిధి): వేములవాడలోని నృత్య కళా నికేతన్ సేవా సంస్థ లో శనివారం యెల్ల పోశెట్టి 58వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఇందులో స్థానిక శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం, బద్ది పోచమ్మ వీధి, వేములవాడ గార్లు మరియు జిల్లా మహా భారత రంగస్థల కళా కారుల సంగం మరియు వేములవాడ నృత్య కళా నికేతన్ కళా కారులు మరియు మిద్దె రాములు కళా పీఠం ఒగ్గు కళా కారులు అందరు కలిసి వేములవాడ ప్రధాన కార్యాలయం నందు ఘనంగా వేడుకలు జరిగాయముందుగా కళాకారులు వారి వారి కళారూపాలను ప్రదర్శించారు మరియు గీతాలను ఆలపించేసారు ఇందులో పాల్గొన్న కళా కారులు. శ్రీ బొడ్డు. రాములు. వరాల దేవయ్య పిన్నింటి హనుమాన్లు. కాసారం లక్ష్మణ్. మానువాడ లక్ష్మి నారాయణ. శ్రావణ పెల్లి శ్రీనివాస్. మిద్దె వినీత్ ఇంద్రాల మోహన బీరవేణి. బాగయ్య. గరికంటి చంద్రయ్య శ్రీరాముల. శ్రీనివాస్. అన్నారపు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో గ్రీన్ డే ఉత్సవాలు

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 6: (నేటినిజం ప్రతినిధి): విద్యార్థులసర్వతోముఖాభివృద్ధికి పుస్తకాలలోని చదువేకాక సమాజములోని వివిధ విషయాలపట్ల అవగాహన కలగడం కూడా ముఖ్యమన్న ఉద్దేశంతో విభిన్న కార్యక్రమాలను నిర్వహించడంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఎప్పుడూ ముందంజలో ఉంటుంది.

అందులో భాగంగానే శనివారం పాఠశాల విద్యార్థులు గ్రీన్ డే సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పచ్చదనాన్ని ప్రతిబింబించే విద్యార్థుల వివిధ కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సంబరంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ ముఖ్య అతిథిగా పాలు పంచుకొని విద్యార్థులను అభినందించారు. పాఠశాల డైరెక్టర్ శ్రీసన్నిధి వెంకటకృష్ణ , ప్రధానోపాధ్యాయులు కళ్యాణ్ కుమార్, ఉపాధ్యాయినీఉపాధ్యాయులు పాల్గొన్నారు



